క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన



భీమసింగి పోలింగ్‌బూత్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ రాంబాయి

జామి: గజపతినగరం నియోజకవర్గం పరిధిలో ఉన్న మండలంలో విజినిగిరి,భీమసింగి తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ రాంబాయి బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వసతులను పరిశీలించి, పలు సమస్యలను గుర్తించారు.తహసీల్దార్ వెంట ఆర్ఐ శ్రీదేవి, ఆయా గ్రామాల వీఆర్ఓలు ఉన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



డీఎస్సీ అభ్యర్థులకు మెటీరియల్ అందజేస్తున్న ఉపాధ్యాయులు

మెరకముడిదాం: మండలంలోని గర్భాం గ్రామంలో రవితేజ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో డీఎస్సీ అభ్యర్థులు 15 మంది కి ఇటీవల కొంత మంది ఉపాధ్యాయులు ఉచితంగా శిక్షణ ఇచ్చారు. వారికి ఉపాధ్యాయులు డీఎస్సీ స్టడీ మెటీరి యల్‌ను బుధవారం అందజేశారు. ఉచితంగా శిక్షణ ఇచ్చి,మెటీరియల్ అందించిన ఉపాధ్యాయులను రవితేజ పాఠశాల యజమాని శంకరరావు అభినందించారు.

పౌష్టికాహారం తప్పనిసరి

బొండపల్లి: గర్భిణులు, బాలింతలు, చిన్నారులతో పాటు కౌమార బాలికలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు తప్పని సరిగా పౌష్టికా హారంపై తీసుకోవాలని విజయనగరం జేఎన్‌టీయూ ఎన్ఎస్ఎస్ యూనిట్-2 పీఓ బొత్స ధర్మారావు సూ చించారు. మండలంలోని గొట్లాం గ్రామంలో జేఎన్‌టీయూ ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో రెండో రోజు బుధవారం ఎన్ఎస్ఎస్ శిబిరం కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం -5లో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణులు,బాలింతలతో పాటు బరువు తక్కువ పిల్ల లు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు జె.సత్యసాయి, సాకేత్, జె.సుమతి, పి.ప్రగతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం నేడు

జామి: మండల సర్వసభ్యసమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తిరు మలరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ నిబంధనలను అనుసరించి ఈసమావేశం నిర్వహించనున్నామని, మండల పరిషత్ సభ్యులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

మెరకముడిదాం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అన్ని పార్టీల ముఖ్యనాయకులతో గురువారం సమావేశం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వై.వి.పద్మావతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం ప్రారంభమవు తుందని, అన్ని పార్టీల నాయకులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

సీతారాముల విగ్రహాల ఊరేగింపు

వేపాడ: మండలంలోని వల్లంపూడి నూతన రామాలయంలో ప్రతిష్ఠించనున్న సీతారాముల విగ్రహాలను వేపాడ,వల్లంపూడి జంటగ్రామాల్లో బుధవారం సాయంత్రం ఊరేగించారు. ఈనెల 25,26, 27 తేదీల్లో సీతారాములు, విజయగణపతి, జ్ఞానసరస్వతి విగ్రహాల ప్రతిష్ఠోత్సవం నిర్వహించనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. విగ్రహాలను గ్రామపెద్దలు,మహిళలు 108 కళశాలతో ఊరేగింపుగా ఆలయానికి తీసుకువెళ్లారు.

ఉల్లాసంగా..



పోటీల్లో దౌడు తీస్తున్న గుర్రం

లక్కవరపుకోట: మండలంలోని తలారి గ్రామంలో అచ్చియ్యమ్మ పేరంటాల తీర్థం, చందులూరు గ్రామంలో ఎర్రయ్యమ్మ పేరంటాల తీర్థం సందర్భంగా బుధవారం నిర్వహించిన అంతర్ జిల్లాల గుర్రాలు, ఎడ్ల పరుగు పందెం పోటీలు ఉల్లాసంగా..ఉత్కంఠ భరితంగా సాగాయి. తలారి గ్రామంలో నిర్వహించిన గుర్రాల పరుగు పోటీల్లో 15 గుర్రాలు పాల్గొన్నాయి. వరుసుగా అయిదు స్థానాల్లో నిలిచిన గుర్రాలకు సంబంధించిన జాకీలకు నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు. చందులూరులో నిర్వహించిన ఎడ్ల బళ్ల పరుగు పోటీల్లో 8 బళ్లు పాల్గొన్నాయి. వీటిలో గెలుపొందిన యజమానులకు నగదు బహుమతిలను అందజేశారు. తీర్థం సందర్భంగా ఉదయాన్నే అమ్మవార్లకు గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి యడ్ల కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

పురిటిపెంటలో ప్రగతి పంట

- రూ.1.37 కోట్లతో ప్రభుత్వ భవనాల నిర్మాణం
- రూ. 94 లక్షలతో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం
- రూ.16 లక్షలతో పాఠశాలలో నాడు–నేడు పనులు
- పథకాల రూపంలో ప్రజలకు చేకూరిన లబ్ధి రూ.42.93 కోట్లు
- రూ.49 లక్షలతో జలజీవన్ మిషన్ పనులు



రైతురోసాకేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలు



పురిటిపెంట గ్రామసచివాలయం-1 భవనం



నాడు-నేడులో భాగంగా ప్రభుత్వం సమకూర్చిన బెంచీలపై కూర్చుని చదువుకుంటున్న పురిటిపెంట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు



గ్రామంలోని మారుతీనగర్ కాలనీలో నిర్మించిన సీసీ రోడ్డు

గజపతినగరం: మండలంలోని పురిటిపెంట మేజర్ పంచాయతీ ప్రగతి పథంలో పయనిస్తోంది. సుమారు 8వేల మంది జనాభా ఉన్న ఈ గ్రామం గత టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేదని, సమ స్యలతో సతమత మయ్యేవారిమని, వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వా త గ్రామం రూపురేఖలే మారిపోయాయని స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు గ్రామస్తులు చెబుతున్నారు. వైఎ స్సార్‌సీపీ అయిదేళ్ల పాలనలో గ్రామంలో రూ.94 లక్షలతో సిమెంట్ రోడ్లు, కాలువల నిర్మాణం చేశారు. జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.49 లక్షలతో రక్షితమంచినీటి పథకాన్ని నిర్మించి, ఇంటిం టికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. మన బడి నాడు–నేడులో భాగంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రూ.16లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో



ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీరు అందించేందుకు నిర్మించిన వాటర్ ట్యాంక్

పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించారు. సుమారు రూ.80 లక్షలతో రెండు గ్రామసచివాలయ భవనాలను, సుమారు రూ.23.94 లక్షలతో రైతు భరోసా కేంద్రం భవనం , రూ.34 లక్షలతో రెండు హెల్త్ క్లినిక్ భవనాలను నిర్మించారు. పథకాల రూపంలో గ్రామంలో లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం ఈఅయిదేళ్లలో రూ.42,93,66,697 జమచేసింది. సచివాలయాల



గ్రామ సచివాలయం-2 భవనం

ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు, పథకాలు పారదర్శకం గా అందుతున్నాయి. రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు విత్తనాలు,ఎరువులు అందజేస్తున్నారు.అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇళ్లు మంజూరు చేశారు.



ఎస్సీకాలనీ సమీపంలో వేసిన సీసీ రోడ్డు

ఆదర్శవంతంగా తీర్చిదిద్దాం..



గజపతినగరం మండలంలో ఆదర్శవంత గ్రామంగా పురిటిపెంటను తీర్చిదిద్దాం. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో సుమారు కోటి రూపాయలతో సీసీ రోడ్లు, డ్రేనేజ్‌లు నిర్మించాం. అర్హులందరికీ పథకాలు అందేలా చూశాం.

– శొంత్యాన విజయలక్ష్మి, పురిటిపెంట సర్పంచ్

జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి..



గ్రామంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాం. గ్రామ వలంటీర్లు ప్రతీ ఇంటిని సర్వే చేయించి, అర్హులతో దరఖాస్తు చేయించి పథకాలను మంజూరు చేయించారు. పథకాల ద్వారా రూ.42.93 కోట్లను నేరుగా ప్రజల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి.

– రేగలత, ఎంపీటీసీ సభ్యురాలు, పురిటిపెంట–2

పేదల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచాం

- అభివృద్ధి, సంక్షేమానికి సీఎం జగన్ సమప్రాధాన్యం ఇచ్చారు
- రానున్న ఎన్నికల్లో మరోసారి జగనన్ను సీఎంను చేయాలి
- టీడీపీ వారు డబ్బు సంచులు పట్టుకుని వస్తారట..!
- మార్కెట్‌లో వస్తువులు కొన్నట్లు ప్రజలను కొంటారట
- ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



రామలింగాపురంలో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ

చీపురుపల్లి: ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచి, మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పాలన సాగించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేయాల ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రజలను కోరారు. మండలంలోని రామలింగాపురం, పుర్రేయవలస గ్రామాల్లో బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నిక లు వస్తే టీడీపీ వారు చేసే విన్యాసాలు నవ్వుతెప్పిస్తాయని అ న్నారు. టీడీపీ వారికి పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరక్క, డబ్బు సంచులు పట్టుకుని ఉన్న వారిని జిల్లాకు పంపిస్తున్నారని, ఇక్కడి ప్రజలను మార్కెట్‌లో వస్తువులు కొనేమాదిరిగా కొనుగోలుచేస్తారట, చీపురుపల్లి నియోజకవర్గ ప్రజలేమైనా అమాయకులా వారిని కొనుగోలు చేయడానికి అని మంత్రి బొత్స ప్రశ్నించారు. పోనీ ఇక్కడికి వచ్చే వారేమైనా స్వాతంత్ర్య సమరయోధులా వారిని ఆదరించడానికి..? ప్రజలు చా లా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమకు ప్రజలు ఇచ్చిన ఓట్లతో పొందిన పదవులను ప్రజల కోస మే వినియోగించామన్నారు. గతంలో కూడా చంద్రబాబు ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా మంత్రిగా ఇక్కడ కొంతమంది పని చేశారని, అప్పటికి ఇప్పటికీ తేడాను గమనించాలన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందించా మని, ప్రతీ గ్రామంలో అభివృద్ధి చేశామన్నారు. రామలింగాపురంలోనే అయిదేళ్లలో రూ.8కోట్లు సంక్షేమ పథ



టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి బొత్స, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

కాల రూపంలో ప్రజలకు ప్రభుత్వం అందించిందన్నారు. రాష్ట్రంలో దళారీ వ్యవస్థ, మధ్యవర్తులు, లంచాలు లేకుండా పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను నాడు–నేడులో భాగంగా కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్ది ఇంగ్లిష్ మీడియం విద్యను ప్రవేశపెట్టి, మన విద్యార్థులు పోటీ ప్రపంచంలో నిలబడే విధంగా సీఎం జగన్ విద్యా వ్యవస్థను మార్చారన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య ఖర్చుల పరిమితి గతంలో రూ.5 లక్షల వర కు మాత్రమే ఉండేదని, నేడు ఆవ్యయాన్ని రూ.25 లక్షలకు సీఎం జగన్ పెంచారన్నారు. ఊరికి, ప్రజలకు మేలు జరిగిందనిపిస్తేనే తమకు మద్దతు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో ఉన్న ఇతర పార్టీ సానుభూ తిపరులు సైతం ఆలోచన చేసి మంచి చేసిని ప్రభుత్వానికి అవకాశం కల్పించాలన్నారు. ఎమ్మెల్యేగా తనకు ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్య ర్థించారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ గతంలో చంద్ర



మంత్రి బొత్స, ఎంపీ బెల్లానకు హారతి పట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

బా బు 600 హామీలు ఇచ్చి మోసం చేసి మళ్లీ ఇప్పుడు ఆరు గ్యారెంటీలు అంటూ వస్తున్నాడని గ్రామాల్లోకి వచ్చే టీడీపీ నాయకులను నిల దీయాలని ప్రజలకు సూచించారు. చీపురుపల్లి ప్రభుత్వ ఆస్పత్రిని 50 పడకల నుంచి వంద పడకల స్థాయికి పెంచామని చెప్పారు.

20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

రామలింగాపురం గ్రామంలో సుదీర్ఘకాలంగా టీడీపీలో ఉన్న గొర్లె రాఘవ, గొర్లె సూరప్పలనాయుడు తదితర 20 కుటుంబాలు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి మంత్రి బొత్స సత్యనారాయణ, ఎంపీ బెల్లాన కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఎంపీపీ ఇప్పిలి వెంకటనర సమ్మ, ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బొత్స సందీప్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల వరహాలనాయుడు, దన్నాన జనార్దనరావు, బెల్లాన త్రినాథరావు, గ్రామ సర్పంచ్ ఇప్పిలి నారాయణమ్మ, ఇప్పిలి రాము తదితరులు పాల్గొన్నారు.

జనం నోట జగన్నినాదం

- గడప గడపకూ పథకాలు అందించాం
- జనం కోసం నిలబడిన సీఎం జగన్‌ను ఆశీర్వదించండి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి



ఆలుగుబిల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

శృంగవరపుకోట: 'జగనన్న రావాలి... శ్రీనన్న కావాలి..జయహో జగన్..ఫ్యాన్ గుర్తుకే మన ఓటు' అన్న నినాదాలు మండలం లోని ఆలుగుబిల్లి, చామలాపల్లి గ్రామాల్లో మిన్నంటాయి. బుధవారం రాత్రి ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మహిళలు ఎమ్మెల్యేకు కుంకుమ దిద్ది, హారతులిచ్చారు. గ్రామదేవతల ఆలయాల్లో ఎమ్మెల్యేతో పూజలు చేయించారు. ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి



ఆలుగుబిల్లిలో గ్రామదేవతకు పూజలు చేయిస్తున్న మహిళలు

ఈ అయిదేళ్ల పాలనలో ప్రతీ గడపకు సంక్షేమ పథకాలు అందాయని, గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రజలవద్దకే పాలన తీసుకు వచ్చారని చెప్పారు. జనం కోసం నిలబడిన జగన్ మళ్లీ సీఎం అయితేనే సంక్షేమం కొనసాగుతుందన్నారు. ఎస్.కోట ఎమ్మెల్యేగా తనకు, విశాఖప ట్నం ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో స్టేట్‌ఫోక్ అకాడమీ డైరెక్టర్ వి.రాంబాబు, వైస్ ఎంపీపీ పి.వి.రమణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, సర్పంచ్‌లు జుత్తాడ సూర్యారావు, బోని ఈశ్వరమ్మ, కె.వెంకటరావు, మోడి కాశీవిశ్వనాథం, బీల వెంకటరావు, ఆర్.సత్యం, జగన్నాథం, జుత్తాడ పెదసూర్యారావు, డి.కోటరావు, జేసీఎస్ ఇన్‌చార్జి వి.సతీష్, నాయకులు వసి బంగారునాయుడు, ఆర్.అనంత్, గణేష్, మోపాడ ఈశ్వర అప్పలనాయుడు, మోపాడ కోటి పాల్గొన్నారు.

ఆలయ ప్రారంభోత్సవం



హోమ గుండం వద్ద పూజలు చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

గుర్ల: మండల కేంద్రంలో మూడురోజుల పాటు వైభవంగా నిర్వహించిన వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా వేద పండితులు సమక్షంలో హోమం, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, జేసీఎస్ కన్వీనర్ బెల్లాన బంగారునాయుడు దర్శించుకున్నారు. స్థానిక నాయకులు ప్రసాద్, సీతారాం, రమేష్, అప్పలనాయుడు, వెంకటరమణ, భానుచంద్రరావు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



వేపాడ: జాకేరులో సీతమ్మకు సారె తీసుకెళ్తున్న భక్తులు



వేపాడ: జాకేరులో సీతారాముల కల్యాణం జరిపిస్తున్న సర్పంచ్ చిన్నమ్మలు, అప్పలనాయుడు దంపతులు

వేపాడ: జాకేరు గ్రామంలో రామాలయ వార్షికోత్సవం సందర్భంగా సర్పంచ్ బుద్దా చిన్నమ్మలు, అప్పలనాయుడు దంపతుల ఆధ్వర్యంలో సీతా రాముల కల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. ముందుగా సర్పంచ్ ఇంటి నుంచి సీతమ్మ తల్లికి 108 రకాల స్వీట్లు, పండ్లతో ఊరే గింపుగా సారె తీసుకువెళ్లారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మహిళ కోలాటం ఆకట్టుకుంది. నెల్లిమర్ల దుర్గా పీఠాధిపతి శ్రావణ చైతన్యానంద స్వామి (చిన్నస్వామి) ఆధ్యాత్మిక ప్రవచనాలు



జామి: పుష్పగిరిలో పూజలందుకుంటున్న సత్యభామ,రుక్మిణీ సమేత వేణుగోపాలస్వామి

చేశారు. ఆలయం వద్ద మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.

వేణుగోపాలస్వామి కల్యాణం

జామి: మండలంలోని పుష్పగిరి గ్రామంలోని పురాతన వేణుగోపాలస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్స వం వేద పండితుల ఆధ్వర్యంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.

కేజీబీవీల్లో ప్రవేశాలకు దరఖాస్తులాహ్వానం

బొండపల్లి: మండలంలోని దేవుపల్లి కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో ఆరోతరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ ప్రత్యేక అధికారి కె.చంద్రకళ బుధవారం ఓ ప్రకటనలో కోరారు. విద్యార్థులు ఏప్రిల్ 11వ తేదీలోగా ఆన్‌లైన్‌లో కాని, నేరుగా కేజీబీవీలో కాని దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. వివరాలకు కేజీబీవీలో లేదా మండల విద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

గజపతినగరం: మండల కేంద్రంలోని బెల్లాన కన్వెన్షన్ హాల్‌లో గురువారం ఉదయం 10: 30గంటలకు వైఎస్సార్‌సీపీ మండలస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు బుధవారం ఓ ప్రకటన లో తెలిపారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అతిథిగా హాజరు కానున్నారని పేర్కొన్నారు.మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

బొండపల్లి మండల సమావేశం రేపు

బొండపల్లి: గొట్లాం గ్రామంలోని సత్య ఫంక్షన్ హాల్‌లో ఈనెల 22వ తేదీన ఉదయం 10:30 గంటలకు వైఎస్సార్‌సీపీ మండలస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ చల్లా చలంనాయుడు, ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి అతిథిగా ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య హాజరు కానున్నారని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

పార్టీ విజయానికి సమష్టిగా పని చేయండి

బొండపల్లి: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి పార్టీ నాయకులు,కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని, ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యను తిరిగి గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఎంపీపీ చల్లా చలంనాయుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు బి.వి.ప్రభూజీరాజు సూచించారు. మండలంలోని ఎం.కొత్తవలస గ్రామంలో ముఖ్యనాయ కులతో బుధవారం సాయంత్రం సమావేశమయ్యారు. గ్రామానికి చెందిన పలువురు నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికలకంటే గ్రామం నుంచి అత్యధిక మెజార్టీ పార్టీకి వచ్చేలా కృషి చేస్తామని చెప్పారు. జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశ రావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు బొద్దల చిన్నంనాయుడు, వైఎస్సార్‌సీపీ



ఎం.కొత్తవలస గ్రామ నాయకులతో ఎంపీపీ చలంనాయుడు, ప్రభూజీరాజు

మండల యువజన విభాగం అధ్యక్షుడు బోడసింగి జగదీశ్వరరావు, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఈదుబిల్లి కృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ పల్లి రఘు, నాయకులు కర్రోతు మాధవ్, కోరాడ సత్యనారాయణ, వార్డు సభ్యులుపాల్గొన్నారు.

నోటి శుభ్రతపై అవగాహన

గజపతినగరం: ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవంలో భాగంగా స్థానిక ఏరియా హాస్పిటల్‌లో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో నోటి శుభ్రతపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు రోజుకు రెండు సార్లు బ్రష్ చేసుకోవాలని సూచించారు. పొగాకు, గుట్కా,ఖైని లాంటి పదార్థాలను తీసుకోకూడదని, అవి క్యాన్సర్ కారకాలని, వాటికి పూర్తిగా స్వస్తి చెప్పాలన్నారు. అనంతరం రోగులకు టూత్ పేస్టులు, మౌత్ వాష్‌లు పంపిణీ చేశారు.ఆర్ఎంఓ గౌరీ రామలక్ష్మి, దంత వైద్య



అవగాహన కల్పిస్తున్న ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్

నిపుణుడు పి.బాలాజీ, గైనకాలజిస్ట్ అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.